సాక్షి
వరంగల్
ఆదివారం । 22 । జనవరి । 2023



పది శాతం నిధులు కేటాయించాలి
కేంద్ర ప్రభుత్వం విద్యకు బడ్జెట్‌లో పదిశాతం నిధులు కేటాయించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.
- 8లో▸



మెడికల్ మాఫియా లబ్ధికే..
మెడికల్ మాఫియాకు లబ్ధి చేకూర్చడానికే 'ఆయుష్మాన్ భారత్'ను రాష్ట్రంలో అమలు చేయట్లేదని కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ ఆరోపించారు.
- 8లో▸

వాతావరణం
గరిష్టం/కనిష్టం
$31.0^0/17.0^0$
జిల్లాలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండ వేడి మామూలుగా ఉంటుంది. రాత్రి పొగమంచు కారణంగా చలి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

నిజాయితీ చాటుకున్న కండక్టర్



నర్సంపేట: నర్సంపేట డిపోకు చెందిన బస్సులో ప్రయాణికురాలు మర్చిపోయిన రూ.20 వేల విలువైన స్మార్ట్ ఫోన్‌ను తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకున్నాడు కండక్టర్ సాంబయ్య. నర్సంపేట డిపో నుంచి నిజామాబాద్ వెళ్తున్న అద్దె బస్సు శుక్రవారం హనుమకొండ బస్టాండ్‌కు చేరుకోగానే.. పాలకుర్తికి చెందిన లకావత్ అఖిల జగిత్యాలకు వెళ్లేందుకు బస్సు ఎక్కింది. ఆ కొద్దిసేపటికి అఖిల తన ఫోన్ పోయిందని, తాను టిఫిన్ చేసిన హోటల్‌లో మర్చిపోయానని హడావిడిగా బస్సు దిగింది. హోటల్‌లో ఫోన్ దొరక్కపోవడంతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తన ఫోన్ సిగ్నల్ పూడూరు పరిధిలో చూపిస్తోందని బస్టాండ్‌లో కండక్టర్ సాంబయ్య నంబర్ తీసుకుని ఫోన్ చేసింది. సాంబయ్య బస్సులో వెతకగా ఫోన్ దొరికింది. సాంబయ్య జగిత్యాల బస్టాండ్‌లో ప్రయాణికురాలి సోదరుడు గోపిరెడ్డి ఉదయ్‌కిరణ్‌కు స్మార్ట్‌ఫోన్ అందించాడు. నిజాయితీ చాటిన సాంబయ్యను డిపో ఉద్యోగులు అభినందించారు.

సౌర విద్యుత్‌కు సర్పంచ్ చేయూత



గీసుకొండ: జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ మరియపురం సర్పంచ్ అల్లం బాలిరెడ్డి చొరవతో ఇంటింటికీ సౌర విద్యుత్ కోసం గ్రామస్తులు ముందుకొచ్చారు. ఇప్పటికే గ్రామంలోని వీధి లైట్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సర్పంచ్ సౌర విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. ప్రతి ఇంటికీ సోలార్ వెలుగుల కోసం రూ. 20 వేల సహాయం చేయడానికి ఆయన ముందుకు వచ్చారు. శనివారం 37 కుటుంబాలు సోలార్ విద్యుత్ కనెక్షన్ తీసుకునేందుకు ముందుకొచ్చారు. గ్రామంలో 191 నివాస గృహాలుండగా వారిలో మెజార్టీ కుటుంబాలు సోలార్ విద్యుత్ కోసం తమ సమ్మతి తెలిపాయి. ఇందులో సర్పంచ్ బాలిరెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శి స్వప్న, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

'ఈశ్రామ్'తో ప్రత్యేక గుర్తింపు



నర్సంపేట: కార్మికులంతా ఈశ్రామ్ కార్డు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అసంఘటిత రంగ కార్మికుల వెల్ఫేర్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో అసంఘటిత కార్మికులకు శనివారం ఈశ్రామ్ కార్డుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా దేవేందర్‌రెడ్డి ఈశ్రామ్ కార్డు ప్రయోజనాలు తెలిపారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సునిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకున్న సంక్షేమ పథకాలకంటే ఎక్కువ ఈశ్రామ్ ద్వారా సంక్షేమ పథకాలు భవిష్యత్‌లో ఉండబోతున్నాయన్నారు. అనంతరం న్యాక్ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సామెల్‌జాన్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రసాద్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు మహమ్మద్ మైముద్దీన్ అలీ, రాజకుమారి, న్యాక్ కో–ఆర్డినేటర్ రమేశ్, కార్మిక సంఘం నాయకులు పాలడుగుల రమేశ్, గోనె యువరాజు, కొల్లూరి లక్ష్మీనారాయణ, అనంతగిరి రవి, గోవర్ధనచారి, కుమారస్వామి, రవి, కొమ్మాలు, చంద్రమౌళి, సీఎస్‌సీ సెంటర్ కో–ఆర్డినేటర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నటరాజ వందనం.. శివుడికే అంకితం

అమ్మ రాసిన పుస్తకంలోంచి నృత్య రూపకం రూపొందించా..
- రామప్పలో ప్రదర్శించాలనేది నా కోరిక..
- కాకతీయులు ఏలిన వరంగల్‌లో ప్రదర్శిస్తున్నందుకు సంతోషంగా ఉంది
- 'సాక్షి'తో అంతర్జాతీయ శాస్త్రీయ నృత్యకారిణి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత మల్లికా సారాభాయ్

SAKSHI INTERVIEW సాక్షి



హన్మకొండ కల్చరల్: 'నటరాజ వందనం. శివుడికి అంకితం చేసిన నృత్య ప్రదర్శన. మా అమ్మ మృణాళిని సారాభాయ్ వెలువరించిన 'లవ్ సాంగ్స్ టు శివ' పుస్తకం నుంచి రూపొందించింది. సాధారణంగా పురుష దేవతల్లో ఐక్యత కోసం నాయిక అన్వేషణగా ఇది ప్రదర్శితమవుతుంది.' అని అంతర్జాతీయ శాస్త్రీయ నృత్యకారిణి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత మల్లికా సారాభాయ్ అన్నారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామప్ప ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రం 'కుడా' మైదానంలో 'నటరాజ వందనం' నృత్యాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆమె 'సాక్షి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. తన నృత్య అనుభవం.. నటరాజ వందనం ప్రదర్శన తీరు, వివిధ ఆలయాల్లోని శిల్పాల్లో నృత్య భంగిమల ప్రత్యేకతల్ని వివరించారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే..

నాకు నృత్యమంటే ప్రాణం. ఈ ఇష్టం మా అమ్మ నుంచి వచ్చినట్టుంది. అమ్మ శాస్త్రీయ నృత్యకారిణి. పుస్తకాలు రాసేది. ఆ అభిరుచి నాకు కూడా అలవడింది. కాకతీయుల కాలం నుంచి ప్రసిద్ధి చెందిన పేరిణి నృత్యం గురించి నాకు తెలుసు. 40 ఏళ్ల క్రితం కూచిపూడి గ్రామానికి చెందిన సీఆర్ ఆచార్యుల వద్ద నేను నృత్యం నేర్చుకున్నా. ప్రపంచ వ్యాప్తంగా పేరిణి నృత్య ప్రదర్శనలిచ్చా. శాస్త్రీయ

మల్లికా సారాభాయ్ గురించి క్లుప్తంగా..
అంతరిక్ష శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్, శాస్త్రీయ నృత్యకారిణి మృణాళిని సారాభాయ్ దంపతుల కుమార్తె మల్లికా సారాభాయ్. 1954 మే9న అహ్మదాబాద్‌లో జన్మించారు. చిన్నతనంలోనే నృత్యం నేర్చుకున్నారు. 15ఏళ్ల వయస్సులో సినీ నటిగా పేరు తెచ్చుకున్నారు. 18 ఏళ్ల వయస్సులో భరతనాట్యం, కూచిపూడి శాస్త్రీయ నృత్యంలో అసాధారణ మైన యువనర్తకిగా గుర్తింపు పొందారు. నాటక, నృత్యరంగంలో చేసిన కృషికిగానూ గుజరాత్ ప్రభుత్వం ఆమెకు గౌరవ్ పురస్కార్ అందించింది. 2010లో భారత ప్రభుత్వంచే పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు.

సమకాలీన రచనలు సృష్టించి ప్రదర్శనలిస్తూ వస్తున్నా. 30 ఏళ్లుగా ప్రతిష్టాత్మక ఆర్ట్స్ సంస్థ 'దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్'కు కో–డైరెక్టర్‌గా ఉన్నా. 1989లో మహిళా శక్తిని బలోపేతం చేసే సోలో థియేట్రికల్ వర్క్‌లను ప్రదర్శించాం. సామాజిక మార్పు కోసం, మహిళా సాధికారత, పర్యావరణ స్పృహ కలిగించేలా మా ప్రదర్శనలుంటాయి. అనేక రంగస్థల నిర్మాణాల్ని రూపొందించాం. సామాజిక మార్పు, పరివర్తన కోసం కళల్ని ఉపయోగించడమే నా ధ్యేయం.

నాట్యాల్లో ప్రత్యేకం..
నాట్యాల్లో నటరాజ వందనం ప్రదర్శన ఒక ప్రత్యేకం. మా అమ్మ మృణాళిని సారాభాయ్ రచించిన 'లవ్ సాంగ్స్ టు శివ' పుస్తకం నుంచి నృత్య రూపకాన్ని కూర్పు చేశాను. పరమాత్మ కోసం ఆత్మ చేసే అన్వేషణే భరతనాట్యం. శివపార్వతుల నృత్యాన్ని చూడడానికి విశ్వం నిశ్చలంగా మారుతుంది. ఈ ప్రదర్శనను వర్ణం అని కూడా పిలుస్తారు. ఈప్రదర్శనలో నృత్యకారుడు శివుడి తాండవ నృత్య శక్తిని, గంభీరమైన రూపాన్ని చూపిస్తాడు.

రామప్పలో ప్రదర్శించాలని కోరిక..
రామప్పలో నటరాజ నృత్య ప్రదర్శన ఇవ్వాలనేది నా కోరిక. కొన్ని కారణాల వల్ల ప్రదర్శన ఇవ్వలేకపోయా. కానీ కాకతీయులు ఏలిన వరంగల్ నగరంలో ప్రదర్శించడం కూడా సంతోషంగానే ఉంది. ఇందుకు కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వారు చాలా సహకారం అందించారు. రామప్ప ఆలయంలోని శిల్పాల నృత్యభంగిమలు ఎంతో ప్రత్యేకమైనవి. పూర్వం పురాతన దేవాలయాల్లోనే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు జరిగేవి. అప్పటి వాళ్లు కళాపిపాసులు. అందుకేనేమో నృత్య ప్రదర్శనలను వివిధ నృత్య భంగిమల్లో శిల్పాలుగా రూపొందించారు. చరిత్రను, పురాతన దేవాలయాలను కాపాడుకోవాలి.

అభిరుచి ఉండాలి..
ఈపోటీ ప్రపంచంలో శాస్త్రీయ నృత్యం నేర్చుకోవాలంటే అభిరుచి ఉండి తీరాలి. లేదంటే మనల్ని మనం నిరూపించుకోలేం. ముందు తరాల వారు శాస్త్రీయ నృత్యాన్ని పరిపూర్ణంగా నేర్చుకోవాలి. నేర్చుకోవాలనే బలమైన కోరిక ఉండి, ఆర్థిక బలహీనత వల్ల వెనకబడేవారికి నేర్చుకునేలా అవకాశం కల్పించాలి. మన ప్రభుత్వం శాస్త్రీయ కళలకు నిధులివ్వట్లేదు. ప్రభుత్వం నుంచి కూడా ప్రోత్సాహం అవసరం.

పాకాలలో జంగల్ క్యాంపింగ్

- ట్రెక్కింగ్‌కు పర్యాటకులకు ఆహ్వానం

ఖానాపురం: పాకాల పర్యాటక ప్రాంతంలో ఏకో టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు ఫారెస్ట్ శాఖ ముందడుగేసింది. 'జంగల్ క్యాంపింగ్, ట్రెక్కింగ్' పేరిట పాకాల పర్యాటకాన్ని ఆస్వాదించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యూ పాయింట్ వద్ద క్యాంపింగ్ నిర్వాహకులు సృజన్, మేనేజర్ పృథ్వీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. టెంటెడ్‌తో కూడిన వసతిని ఫ్యామిలీల కోసం ఏర్పాటు చేస్తున్నారు. ముగ్గురు నుంచి ఆపై ఎంత మంది కుటుంబంతో వచ్చినా టెంటెడ్ వసతి కల్పించనున్నారు. ఇందులో భాగంగా ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. ఈవెంట్ సాయంత్రం నుంచి మరుసటి రోజు ఉదయం వరకు కొనసాగుతుంది. ఇందులో పాల్గొనాలనుకునేవారు 81252 38653 నంబర్‌కు ఫోన్ చేసి బుక్ చేసుకోవాల్సి ఉంది. కుటుంబీకుల కోసం క్యాంపింగ్ టెంట్స్‌ను ఏర్పాటు చేసి అందులో స్లీపింగ్ బ్యాగ్స్, ఏయిర్ పిల్లోస్, దుప్పట్లు అందుబాటులో ఉంచుతున్నారు.

ట్రెక్కింగ్, బర్డ్‌వాక్..
వ్యూ పాయింట్ వద్ద లైటింగ్, సోలార్, ల్యాంప్ లైట్స్, సౌండ్స్ సిస్టమ్, పిల్లలు ఆడుకునేలా ఏర్పాట్లు చేశారు. పాకాల విశిష్టత, పక్షుల వివరాలు పర్యాటకులకు వివరించనున్నారు.

వింటర్‌లో పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రెక్కింగ్, చిత్తడి నేలల సందర్శన, పాకాల అందాల్ని వీక్షించేందుకు అవకాశం కల్పిస్తారు. ఈవెంట్‌లో పాల్గొనాలనుకుంటే.. ఒక్కో వ్యక్తి రూ.1500 చెల్లించాలి. భోజన, తదితర వసతులు నిర్వాహకులే చూస్తారు. పర్యాటకులకు ఇబ్బందుల్లేకుండా ఫారెస్ట్ బేస్ క్యాంప్ సిబ్బంది, ప్రైవేట్ ఏజెన్సీకి సంబంధించిన ముగ్గురు వ్యక్తులు అందుబాటులో ఉంటారు.



టెంటెడ్ వసతి వద్ద నిర్వాహకులు

పాకాలలో ప్రారంభం
పాకాలలో జంగల్ క్యాంపింగ్, ట్రెక్కింగ్‌ను ఇప్పటికే ప్రారంభించాం. ఫారెస్ట్ శాఖ సహకారంతో ఏర్పాటు చేశాం. సాయంత్రం నుంచి మరుసటి రోజు ఉదయం వరకు ఈవెంట్ నిర్వహిస్తాం. కుటుంబ సభ్యులు ఎంత మంది హాజరైనా వారికి తగినట్లు టెంటెడ్ వసతులు, భోజన వసతి కల్పిస్తాం. పాకాలకు వచ్చే పర్యాటకులు ఆహ్లాదంగా గడిపి వెళ్లడానికి కావాల్సిన వసతులన్నీ కల్పిస్తున్నాం.
– సృజన్, నిర్వాహకుడు

అప్రెంటీస్‌కు దరఖాస్తుల స్వీకరణ

కాళోజీ సెంటర్: ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు (పారా మెడికల్ కోర్సులు) అప్రెంటీస్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 31లోపు హనుమకొండలోని అశోక టాకీస్ పక్కన ఉన్న ప్రభుత్వం జూనియర్ కళాశాల పాత భవనంలోని వరంగల్ జిల్లా డీఐఈఓ కార్యాలయంలో తమ దరఖాస్తులు అందేలా చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం 79979 94355 లేదా 99087 41338 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

మహిళలు వ్యాపారాల్లో రాణించాలి

- అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్

నల్లబెల్లి: మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు వ్యాపారాల్లో రాణించాలని, అందుకవసరమైన ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తోందని అడిషనల్ డీఆర్డీఓ జి.శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో తేజ మిర్చి కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శనివారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్లబెల్లి మండలంలోని రెండు తేజ మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఆసక్తి కలిగిన మహిళా సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. వ్యాపారంలో రాణించేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీపీఎం సరిత, ఏపీఎం అనిత, మదర్‌థెరిస్సా మండల సమాఖ్య ప్రధాన కార్యదర్శి కనుకం అనుష, ప్రధాన కార్యదర్శి రమ, సీసీలు రవి, కవిత, పద్మ, వీఓఏలు, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

రైతు ఇంటివద్దే మిర్చి కొనుగోలు
దుగ్గొండి: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా రైతు ఇంటి వద్దే తేజ మిరప కాయలను కొననున్నట్లు అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రశాంతి మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం మిరప రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మిరపకాయలను ఇతర మార్కెట్లకు తరలించడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మిరప కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే ఖర్చులు ఉండవన్నారు. రైతులు మిరప కాయలను బాగా గ్రేడింగ్ చేసి ఇస్తే మార్కెట్ రేటు చెల్లించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల, డీపీఎం సరిత, ఉద్యానవన అధికారి జ్యోతి, ఏపీఎం రాజుకుమార్, ఏఓ దయాకర్, మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు, లలిత, రజిత, ముద్దునూరు, తిమ్మంపేట గ్రామాల సర్పంచ్‌లు సురేందర్‌రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

- మీటింగ్‌కు రాని వారికి నోటీసులు
- మన ఊరు–మన బడి సమీక్షలో కలెక్టర్ గోపి

కరీమాబాద్: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టిన పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ గోపి అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇందులో కలెక్టర్ గోపి మాట్లాడుతూ.. టెండర్స్, అగ్రిమెంట్స్ అంటూ కాలయాపన చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిలో పనులు సరిగ్గా జరగకపోవడానికి కారణాలేంటని ప్రశ్నించారు. సమస్యలు తన దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా పాలన, ప్రభుత్వ పథకాల అమలుపై సమావేశాలు నిర్వహించనున్నట్లు, హాజరు కాని వారికి నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కిచెన్ షెడ్లు, ప్రహరీగోడలు, టాయిలెట్స్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారులు కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించాలని ఆదేశించారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ గోపి

గణతంత్ర వేడుకల్ని విజయవంతం చేయాలి
గణతంత్ర వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ గోపి అన్నారు. అధికారులకు కేటాయించిన పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం జనవరి 26 వేడుకలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, సర్టిఫికెట్ల పంపిణీ ఉన్నందున డీఈఓ, డీపీఆర్‌ఓలు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

అభివృద్ధి పనుల్ని పరిశీలించండి
జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చేపడుతున్న పనుల్ని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ గోపి అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్, సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, ఆధార్ సీలింగ్, నర్సరీ ప్లాంటేషన్‌పై ఎంపీడీఓలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓలు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

సీఎస్ వీడియో కాన్ఫరెన్స్
కంటి వెలుగు శిబిరాలను పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. హైదరాబాద్ నుంచి శనివారం సీఎస్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతీ రోజు ఉదయం 9:15లోపు క్యాంపుల సమాచారం అప్డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు కూడా పర్యటించాలన్నారు. క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న రీడింగ్ గ్లాస్ స్టాక్‌ను కలెక్టర్లు ప్రతీ రోజు పర్యవేక్షించాలని, రీడింగ్ గ్లాస్‌లు అవసరముంటే జిల్లాలకు పంపిస్తామని చెప్పారు.
వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీవత్స, డీఈఓ వాసంతి, డీపీఓ కల్పన, డీసీపీ వెంకటలక్ష్మి, ఆర్డీఓ మహేందర్‌జీ, డీఆర్డీఓ సంపత్‌రావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సగానికి సై!

రబీలో 1,06,622 ఎకరాలకు.. 50,530 ఎకరాల్లో వరి సాగు
- గతేడాది మాదిరిగా ఈసారి కూడా రైతుల మొగ్గు
- ఆ తర్వాత మొక్కజొన్న పంటపై ఆసక్తి
- చెరువులు, కుంటల్లో నీటి ఆధారంగా పంటలు
- నీటిని పొదుపుగా వాడాలంటున్న అధికారులు



రాయపర్తి–కొండూరు మార్గమధ్యలో వరి నారు తీస్తున్న కూలీలు

సాక్షి, వరంగల్: వర్షాకాలంలో విస్తారంగా కురిసిన వర్షాలకు చెరువులు, బావులు, జలాశయాల్లోకి పుష్కలంగా నీరు చేరింది. ఎలాంటి లోటు లేకుండా పుష్కలంగా ఉన్న నీటితో వానాకాలం పంటలు పూర్తి చేసిన రైతులు రబీ సీజన్‌కు సిద్ధమయ్యారు. జిల్లాలోని నీటివనరుల ఆధారంగా బావులు, కాల్వలు, పాకాల ఆయకట్టు కింద వరి నార్లు పోసిన రైతులు నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఊరూరా వరి నాట్లు ఊపందుకున్నాయి. రబీ సీజన్‌లో 1,06,622 ఎకరాలకు.. 50,530 ఎకరాల్లో రైతులు వరి సాగవుతున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నా.. ఇది 60వేల ఎకరాలకు దాటిపోయే అవకాశం లేకపోలేదని అంటున్నారు. ముఖ్యంగా పాకాల ఆయకట్టు కింద నర్సంపేట, చెన్నారావుపేట, ఖానాపురం మండలాల పరిధిలో సాగు భూమి 29,500 ఎకరాలు ఉండగా.. ఇందులో 17,500 ఎకరాలు సాగవుతున్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేశారు. నీటిపారుదల శాఖ కాల్వల ద్వారా 100 రోజులపాటు నీటిని విడుదల చేస్తామని సంబంధిత అధికారులు ప్రకటించడంతో ఆశతో రైతులు వరి పంట ఎక్కువగా సాగు చేస్తున్నారు. కాల్వల ద్వారా వచ్చే నీటితో ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు నింపుకోవడం వల్ల సాగుకు ఢోకా ఉండదనే ఉద్దేశంతో నాట్లు వేస్తున్నారు. ఇంకోవైపు ఇప్పటికే బావులు, బోర్ల కింద రైతులు నారు పోసుకున్నారు. వరి పంటకు ఎక్కువగా నీరు అవసరం ఉండడంతో రైతులు కూడా నీటి లభ్యత ఉంటుందనుకొని సాగుపై మక్కువ చూపుతున్నారు.

మొక్కజొన్నకు తగ్గని ఆదరణ
ఏటా మాదిరిగానే ఈసారి కూడా మొక్కజొన్న పంట పండించేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. గతేడాది 37,838 ఎకరాల్లో సాగు చేస్తే.. ఈసారి 25,110 ఎకరాల్లో సాగు చేయవచ్చని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఇప్పటికే మొక్కజొన్న పంటను చాలాచోట్ల రైతులు సాగు చేశారు. ఇంకొందరు ఇప్పుడిప్పుడే విత్తనాలు విత్తుతున్నారు. అయితే చాలా మంది రైతులు పత్తికి ధర లేకపోవడం.. తక్కువ దిగుబడి రావడంతో ఈ పంటను తీసి మొక్కజొన్న పంట వేస్తున్నారు. ఇంకా సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముందని వ్యవసాయ శాఖ అభిప్రాయపడుతోంది.

వరి సాగు ఎక్కువే..



ఈసారి 1,06,622 ఎకరాల్లో దాదాపు సగం విస్తీర్ణం వరి సాగు చేస్తున్నారు. ఆ తర్వాత స్థానంలో మొక్కజొన్న ఉంది. అలాగే మిర్చి పంటను ఈసారి 4,788 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. వేరుశనగ 2,452 ఎకరాల్లో వేస్తున్నారు. అయిల్‌పామ్ 1,413 ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. టమాట, వంకాయ, బెండకాయ, కొత్తిమీర.. తదితర కూరగాయ పంటలను 302 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. పొదుపుగా నీటిని వాడి రైతులు పంటలు సాగు చేసుకోవాలి.
– ఉషాదయాళ్, జిల్లా వ్యవసాయాధికారి

కూలిన కలల సౌధం

బతుకుపోరులో ప్రాణాలు కోల్పోయిన యువకులు
- పెద్దదిక్కు కోల్పోయి కన్నీటి పర్యంతమవుతున్న కుటుంబాలు
- ఇల్లందు ఘటనలో కమలాపూర్, నర్సంపేటవాసులు నలుగురు దుర్మరణం
- స్వగ్రామాలకు చేరిన మృతదేహాలు.. విషాదఛాయలు

ఫొటోగ్రఫీ వారి వృత్తి. అనుకున్నరంగంలో రాణించి పేరు సంపాదించాలనుకున్న వారి కలలు నెరవేరకుండానే అనంత లోకాలకు చేరుకున్నారు. ఇల్లెందు మండలం కోటిలింగాల సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురిని బలి తీసుకోగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. నలుగురి మృతదేహాలు శనివారం వారి స్వగ్రామాలకు చేరుకున్నాయి. 'తిరిగి వస్తానని చెప్పి వెళ్లి... కానరాని లోకాలకు వెళ్లారా' అంటూ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.
– నర్సంపేట రూరల్/కమలాపూర్/ఇల్లెందు రూరల్



బైరి రాము (ఫైల్)



శివకోటి (ఫైల్)



కల్యాణ్ (ఫైల్)



అరవింద్ (ఫైల్)

- వివరాలు 8లో▸

అమృత్ భారత్ రైల్వేస్టేషన్ల ఎంపిక

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్, వరంగల్, జనగామ, మహబూబాబాద్ రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ రైల్వే స్టేషన్లుగా ఎంపికైనట్లు శనివారం కాజీపేట రైల్వే అధికారులు తెలిపారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్స్ అభివృద్ధి పథకంలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని నాలుగు స్టేషన్లను ఎంపిక చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ఎంపికైన స్టేషన్లలో ప్లాట్‌ఫాంల ఆధునికీకరణ, ఇతరసౌకర్యాలు కల్పించనున్నారు.



సౌర విద్యుత్‌కు 'స్త్రీనిధి' రుణాలు
పరిశోధకులకు ఆన్‌లైన్ పోర్టల్
విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పాటునందించాలి
వాట్సప్ నిట్
- వివరాలు 10లో▸

విద్యకు పది శాతం నిధులు కేటాయించాలి

- వైద్యానికి 6 శాతం కేటాయింపులుండాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి


మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

కేయూ క్యాంపస్: కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి బడ్జెట్‌లో నిధుల కోత పెడుతుందని, రాబోయే బడ్జెట్‌లో విద్యకు 10శాతం నిధులు, వైద్యానికి 6 శాతం నిధులు కేటాయించాలని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యా, వైద్యానికి నిధులు తగ్గిస్తుందన్నారు. గత బడ్జెట్‌లో విద్యకు కేవలం 2.64శాతం నిధులు, ఆయూష్మాన్ భారత్‌కు 2.1శాతం నిధులు మాత్రమే కేటాయించారని మండిపడ్డారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ప్రవేశపెట్టి విద్యార్థులపై ఫీజుల భారం మోపుతున్నారని ఆరోపించారు. ఆదివారం వరకు సంతకాలు సేకరించి 23న ప్రధానమంత్రికి కొరియర్ ద్వారా పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీధరకుమార్‌లోథ్, గడ్డం కృష్ణ, ఆర్‌డీ ప్రసాద్, అనిల్‌కుమార్, మధుర్ రావు, బ్రహ్మయ్య, రాజేశ్వరి, స్వప్న, వందన, వాణి, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో సర్కార్ జాప్యం

రాష్ట్రంలోని ఒప్పంద అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ప్రతీ అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని, అయినా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకులు ఎమ్మెల్సీని కలిశారు. 15–20 ఏళ్లుగా విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు అధ్యాపకులుగా పని చేస్తున్నామని వేతనం 30 శాతం పెంచాలని, కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఎత్తివేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును గవర్నర్ ఇప్పటి వరకు ఆమోదించలేదన్నారు. సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, ఒప్పంద అధ్యాపకుల సంఘం బాధ్యులు డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ కరుణాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్, డాక్టర్ ఫిరోజ్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

కళలతో సమాజ చైతన్యం

- ప్రముఖ నృత్యకారిణి మల్లికా సారాభాయ్

హన్మకొండ: నాట్యం కేవలం కళే కాదని సమాజాన్ని చైతన్యం చేసే సాధనమని ప్రముఖ భారత నృత్యకారిణి, పద్మభూషన్ మల్లికా సారాభాయ్ అన్నారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కళలకు రాజకీయం ఆపాదించడం ఎంత వరకు సమంజసమని, భక్తి ఆరాధనతో చేసే ఉత్సవాలను రామప్పలో నిర్వహించకుండా అభ్యంతరాలు చెప్పడం సరి కాదన్నారు. రామప్పలో ఉత్సవాలు నిర్వహించి శివుడికి ప్రీతిపాత్రమైన నృత్య ప్రదర్శన ఇవ్వాలని అనుకున్నానని, అక్కడ నిర్వహిస్తే ఎంతో సంతోషించేదానినని, రాజకీయాలు ముడిపెట్టి అనుమతివ్వకపోవడం బాధాకరమన్నారు. దీంతె వరంగల్‌లో ఉత్సవాల నిర్వహణకు కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ఏర్పాట్లు చేసిందన్నారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ట్రస్టీ బి.వి.పాపారావు మాట్లాడుతూ రాజకీయంగా విభిన్న అభిప్రాయాలు ఉండొచ్చు.. రామప్పకు భక్తి భావంతో వెళ్తాం.. అయితే దానిని రాజకీయంగా చూడడం సరి కాదన్నారు. తాము 14 ఏళ్లు కష్టపడి రామప్పకు యునెస్కో గుర్తింపు సాధించామన్నారు. రామప్ప కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్నందునే రాజకీయ కోణంలో మల్లికా సారాభాయ్ ఫెస్టివల్‌కు అనుమతి ఇవ్వలేదన్నారు. ఇక్కడ కేసీఆర్ సీఎంగా ఉన్నారని.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిని ఇతరులకు ఇవ్వబోమని ఆయన అనడం లేదుగా అన్నారు. రాజకీయ ఇబ్బందులు వస్తాయనే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రామప్పలో ఉత్సవాల నిర్వహణకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్రంలోని వారసత్వ కట్టడాలను రాష్ట్ర పరిధిలోని తీసుకొచ్చేందుకు పోరాడుతామన్నారు.



కూలిన కలల సౌధం

బతుకుపోరులో ప్రాణాలు కోల్పోయిన యువకులు
- కన్నీటి పర్యంతమవుతున్న కుటుంబాలు
- స్వస్థలాలకు మృతదేహాలు
- అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు


రాము మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు


కల్యాణ్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

వారంతా 20 – 35 ఏళ్ల మధ్య వయసున్న యువకులు.. పనిచేస్తేనే బతుకు బండిని లాగే నిరుపేద కుటుంబాలు.. పొట్టకూటి కోసం ఫొటోగ్రఫీని వృత్తిగా ఎంచుకుని వృత్తిలో ఇప్పుడిప్పుడే రాణిస్తున్నారు. ఇంతలోనే విధి వక్రీకరించి వారి కలల సౌధాన్ని కూల్చివేసింది. రోడ్డు ప్రమాద రూపంలో కుటుంబాలను వీధి పాలు చేసింది. చిన్న వయసులోనే కొడుకులు దూరమైన తల్లిదండ్రులు, భర్తలను కోల్పోయిన యువతుల ఆర్తనాదాలు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం కోటిలింగాల సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురిని బలి తీసుకోగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమేరకు శనివారం తెల్లవారుజామునే ఇల్లెందు ఆస్పత్రికి చేరుకున్న వారి కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. పోస్టుమార్టం అనంతరం నలుగురి మృతదేహాలను స్వస్థలాలకు తీసుకురాగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తరలివచ్చి కడసారి చూశారు.

– ఇల్లెందు రూరల్/నర్సంపేట రూరల్/కమలాపూర్

ప్రేమించి పెళ్లి చేసుకున్న నెలకే..

హనుమకొండ జిల్లా కమలాపూర్‌కు చెందిన భాషబత్తిని శ్రీనివాస్– రాజమణి దంపతుల కుమారుడు అరవింద్ (21) ఇంటర్ వరకు చదువుకున్నాడు. తల్లిదండ్రులు నాలుగేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. ప్రేమించిన యువతిని పెద్దల అంగీకారంతో గత డిసెంబర్ 17న అరవింద్ పెళ్లి చేసుకున్నాడు. జీవితంలో స్థిరపడాలనే ఆకాంక్షతో ఫొటోగ్రఫీ నేర్చుకోవాలని భావించి హనుమకొండలో నివాసం ఉంటున్నాడు. మిత్రులతో కలిసి ఫొటో షూట్‌కు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం మింగేసింది. ఒక్కగానొక్క కుమారుడిని గారాబంగా పెంచామని, కోరుకున్న యువతితో పెళ్లి చేయగా.. ఇంతలోనే ఈ ఘోరం జరిగిందని తల్లిదండ్రులు విలపించిన తీరు కలచివేసింది. ఇక వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన కొంపెల్లి రాంబాబు– జయల ఏకైక కుమారుడు శివకోటి (31). ఆరేళ్ల క్రితం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానాగారం గ్రామానికి చెందిన కళ్యాణిని ప్రేమ వివాహం చేసుకోగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఫొటోగ్రఫీలో మెరుగైన జీవనం కోసం వరంగల్‌కు మకాం మార్చాడు. అద్దె ఇంట్లో ఉంటున్న ఆయన గతేడాది జాతీయ స్థాయి అవార్డు అందుకున్నాడు. గతేడాదే శివకోటి తల్లి కేన్సర్‌తో మృతి చెందింది. తండ్రి రాంబాబు కరెంట్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వెడ్డింగ్ షూట్ కోసం బయలుదేరి రోడ్డు ప్రమాదంలో శివకోటి ప్రాణాలు కోల్పోగా భార్య, పిల్లలు, తండ్రి దిక్కులేని వారయ్యారు. మృతుల్లో మరో వ్యక్తి హనుమకొండ జిల్లా కమలాపురం గ్రామానికి చెందిన బైరి రాము(32) కూడా ఫొటోగ్రఫీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. పదిహేనేళ్లుగా ఇదే రంగంలో జీవనం సాగిస్తున్న ఆయనకు భార్య రజిని, పాప, బాబు ఉండగా కుటుంబంతో సహా వరంగల్‌లో ఉంటున్నాడు. ఉన్నంతలో జీవనం సాఫీగా సాగుతున్న సమయాన రోడ్డు ప్రమాదం ఆ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. రాముకు తల్లిదండ్రులు సదానందం, శ్రీలత ఉన్నారు.

హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న క్రాంతి రణధీర్..

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ద్వారకపేటకు చెందిన అబ్బునాపురం భాస్కర్–రజిత దంపతుల కుమారుడు క్రాంతి రణధీర్(22) తన స్నేహితుడైన కళ్యాణ్ వద్ద కలిసి ఫొటోగ్రఫీ నేర్చుకోవాలని భావించాడు. వృత్తిలో మెళకువలు నేర్చుకునేందుకు శుక్రవారం మిత్రుడితో కలిసి ఫొటో షూట్‌కు వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను శనివారం ఉదయం ఖమ్మం ఆస్పత్రి నుంచి హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు.

ఆవిరైన చిన్నమ్మ ఆశలు..



వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ద్వారకపేటకు చెందిన ఓదెల కళ్యాణ్ (28) చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయాడు. అదే సమయాన భర్తను కోల్పోయిన కళ్యాణ్ చిన్నమ్మ ఓదెల వనమాల ఆయనను దత్తత తీసుకుంది. ఇంటర్ వరకు చదువుకున్న కళ్యాణ్ ఫొటోగ్రఫీలో మెళకువలు నేర్చుకున్నాడు. 2017లో మహబూబాబాద్ జిల్లా గూడూరుకు చెందిన మౌనికతో వివాహం జరిగింది. పెళ్లయ్యాక వరంగల్ మకాం మార్చాడు. వీరికి రెండేళ్ల కూతురు అంజిత ఉంది. భార్య, కూతురు, చిన్నమ్మతో కలిసి సంతోషంగా ఉంటున్న సమయంలో రోడ్డు ప్రమాదం ఆయనను బలితీసుకుంది. దీంతో పెద్దదిక్కు కోల్పోయిన చిన్నమ్మ వనమాల, భర్త దూరమైన మౌనిక, తండ్రికి ఏమైందో తెలియక చిన్నారి అంజిత రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

అంత్యక్రియలు పూర్తి..

ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం ఓదెల కల్యాణ్, భాషబత్తిని అరవింద్, కొంపెల్లి శివకోటి, బైరి రాము మృతదేహాలను స్వస్థలాలకు తీసుకొచ్చారు. బంధువులు, గ్రామస్తులు, స్నేహితులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కడసారి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య మృతుల అంత్యక్రియలు పూర్తి చేశారు.




విలపిస్తున్న అరవింద్ కుటుంబ సభ్యులు, భార్యను ఓదారుస్తున్న మృతుడు అరవింద్ తండ్రి శ్రీనివాస్, ఇల్లందు ఆస్పత్రి వద్ద రోదిస్తున్న కళ్యాణ్ కుటుంబీకులు




శివకోటి కుమారులు అఖిల్, అక్షిత్.. కళ్యాణ్ కుమార్తె

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ పోచమ్మగుడి, డబ్బాల దగ్గర 200 చ॥గజాలలో నూతనంగా నిర్మించబడుతున్న 2-BHK (గ్రౌండ్ ఫ్లోర్) 2-BHK (1st ఫ్లోర్) 2-సైడ్స్ రోడ్డతో అన్ని వసతులతో అమ్మకానికి సంప్ర॥ 9849007864, 9603413470. [WA-5258]

■ కరుణాపురం నుండి 1KM దూరంలో Kuda Layout Plot 175 Yards గల ప్లాటు అమ్మకానికి కలదు. వివరాలకు వెంటనే సంప్ర॥ 9618768643. [W-775806]

■ About 250 Sq.Yards to 500 Sq.Yards Residential Plot for Sale. Near NIT, Beside Bishop Beretta School, Fatimanagar. Contact Jayaraju: 9989635057 or Praveen: 8008422520. [HA-10057]

FLAT FOR SALE

■ హన్మకొండ జూపార్క్‌కు 300 మీటర్ల దూరంలో ఫాల్ సీలింగ్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యంతో కేవలం రూ॥ 55 లక్షలకే 3 BHK ఫ్లాట్ అమ్మబడును. VRR TULP. 6309840767. [WA-6457]

SERVICES

■ IGLOO ICE CREAM అదాలత్ హన్మకొండ వివాహాది శుభకార్యములకు సప్లయి చేయబడును. వెనిలా 4Lt-250/-, BS 4Lt-350/-, C nuts 4Lt-400/-, B Milk 1Lt-150/-PUR. Cell: 849165892, PRR Cell: 9849375236. [WA-6461]

CHANGE OF NAME

■ I, the undersigned GAYAKWAD SHEETHAL (Old Name) R/o. H.No. 10-4-112, Girmajipet, Opposite Narasimha Rao Hospital, Warangal City & District - 506002, Telangana State, India, have changed my name as GUDURU SHEETHAL (New Name) solemnly declare. [W-775807]

FINANCE

■ హౌజింగ్, బిజినెస్, పర్సనల్, మార్టిగేజ్ & ఉద్యోగస్తులందరికి పర్సనల్ రుణాలు ఏ బ్యాంకులలో అయినా ఇప్పించబడును. & IT Returns, GST License చేయబడును. SRI SAI FINANCE, HNK 7842279342. [WA-6459]

BUSINESS OFFER

■ We Super Stockist of FMCG Products of Masalas & Deserts is looking for District wise Distributors in TS & AP. www.mleps.in Cont: 70329 43367 [Y-748948]

ఆయుర్వేదాలయం

■ అన్ని రకముల మందులు, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, పైల్స్, మధుమేహం, సెక్స్ సమస్యల ప్రభావవంతమైన ఫలితం, వాజీకరణం. డా॥ అశోక్ త్రిపాఠి-సెల్: 7738897455 [K-1141937]

LOANS

■ బాలాజీ కన్సల్టెంట్: (IT రిటర్న్, GST, పాన్‌కార్డ్) చేయబడును. బిజినెస్ లోన్స్, మార్టిగేజ్, పర్సనల్ లోన్స్ ఇప్పించబడును. కాకతీయ థియేటర్ దగ్గర, వరంగల్. సంప్ర॥ 8522825858, 9701432393 [M-1190555]

VISION WATER PURIFIER

■ New year Offers 50% Discount All Purifier Sales & Service. Cell: 8499004848, 9652104848. [WA-6452]

WANTED

■ హన్మకొండ, వరంగల్‌లోని షాపింగ్ మాల్స్, హస్పటల్స్, గోదాములలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 12000–15000. సంప్ర॥ 8688072125. [W-1170513]

■ హన్మకొండలోని డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. సంప్ర॥ 8886858074, 7730008943. [W-1170512]

■ ఇంగ్లీష్, హిందీలో Fluency గల లేడీ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. Any Qualification సంప్ర॥ పావని స్కూల్, ఈద్గా, హన్మకొండ. సెల్: 9393350567. [W-1202915]

■ లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 8000+10000+కమీషన్. సెల్ నెం: 7075554356, 7799856760. [WA-6462]

■ Marketing Sales Executives (M) Sal: 12000+ TA+Inc. Q: Any Degree. Office Executives (F) Sal: 6000-8000+Inc. Q: Any Degree. Varmas Business Services, WGL. 8074214446, 8703550619. [W-775804]

■ Wanted Teachers to Teach 1st to 5th Class E.V.S, English, Computer. Cont: St.Theresa School, Nekkonda, Cell: 8801802586, 9397696508. [W-1170511]

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194 [G-353]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776049]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్-3, హెల్పర్స్-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ అంజన్న హోమ్‌కేర్ పెద్దవారికి పేషెంట్ కేర్/ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp, స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో Hyd. Ph: 9966568882, 9963489661 [HA-900]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-10046]

■ శ్రీమంతుల ఇళ్లల్లో ఇంటిపని, వంటపని, పిల్లలను, పెద్దలను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు కావలెను. జీ: 18,000/-. సంప్ర: 8885347730 / 8367645952 [H-792813]

■ ఇంటి దగ్గర ఉంటూ మా ఇన్వెస్ట్‌మెంట్ బిజినెస్‌కి సంబంధించిన కాల్స్ మాట్లాడటానికి ఫీమేల్ స్టాఫ్ అ॥కా ॥పు. కమిషన్+బోనస్+జీతం, ఇంట్రెస్టెడ్‌గా ఉన్నవారు డీటెయిల్స్ వాట్సాప్ చేయగలరు – 6281159171 [HA-28284]

■ త్రివేణి హోమ్‌కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 7569955551/ 9848571888 [H-786823]

WANTED TEACHERS

■ Wanted Teachers to teach I to VI Hindi, SS, Tel (FT), Maths for IX, X (PT), Kothur, HNK. Cell: 8374040935, 9182538110. [WA-6463]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥లు మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ 9505507558
9010144453
వరంగల్ 9705748198
నర్సంపేట 9505507558
జనగామ 9951602871
మహబూబాబాద్ 9010144453
జయశంకర్ భూపాలపల్లి 9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అలరించిన నటరాజ వందనం



నృత్య ప్రదర్శన ఇస్తున్న మల్లికా సారాభాయ్ శిష్య బృందం

హన్మకొండ కల్చరల్ : రామప్ప దేవాలయాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో ప్రకటించిన సందర్భంగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి హనుమకొండ బాలసముద్రం కుడా మైదానంలో రామప్ప ఫెస్టివల్ వైభవంగా జరిగింది. ముందుగా ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్టీ బీపీ పాపారావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడారు. అనంతరం ప్రముఖ కూచిపూడి, భారత నాట్య కళాకారిణి, పద్మభూషణ్ అవార్డు గ్రహిత డాక్టర్ మల్లికా సారాభాయ్ శిష్యబృందంతో ప్రదర్శించిన నటరాజ వందనం నృత్య ప్రదర్శన అలరించింది. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, కలెక్టర్లు రాజీవ్ గాంధీ హన్మంతు, గోపి, నగర పోలీస్ కమీషనర్ రంగనాథ్, వరంగల్ పూర్వ కలెక్టర్ బీపీ ఆచార్య, ములుగు ఎస్పీ విక్రమ్‌సంగ్రాం, కాకతీయ హెరిటేజ్ ట్రస్టీలు శ్రీధర్‌రావు, పాండురంగారావు, బూర విద్యాసాగర్‌గౌడ్, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులను సన్మానించారు. కార్యక్రమానికి వాఖ్యాతగా మగ్దూం వ్యవహరించారు. ఉమ్మడి జిల్లాల నుండి అధికసంఖ్యలో నృత్యకళాకారులు, నృత్య గురువులు వారి శిష్యబృందంతో పాల్గొన్నారు. హన్మకొండ సీపీ షకూర్, ఏసీపీ కిరణ్‌కుమార్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.



నృత్య ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్, కలెక్టర్లు, పోలీస్ అధికారులు

చికిత్స పొందుతున్న యువరైతు మృతి


శ్రీను (ఫైల్)

మహబూబాబాద్ రూరల్: చికిత్స పొందుతూ యువ రైతు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి శనిగపురం శివారు బోడతండాలో శనివారం జరిగింది. రూరల్ ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన ఇస్లావత్ శ్రీను(35)కు 1.20 గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఎకరం భూమిలో మిర్చి, 20 గుంటల్లో భూమిలో వరి సాగు చేశాడు. మిర్చికి అధిక పెట్టుబడి పెట్టినా సరైన దిగుబడి రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీను ఈ నెల 7న మిర్చి తోట వద్దకు వెళ్లి గడ్డి మందు తాగాడు. గమనించిన శ్రీను భార్య సరోజ చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించింది. పరిస్థితి విషమంగా ఉండడంతో రెండు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి తండ్రి ఇస్లావత్ బోజ్యా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొడవలి.. కొట్లాట

- అత్తపై కోడలు.. భార్యపై భర్త దాడి
- ఎడపల్లి, వర్ధన్నపేటలో ఘటనలు


చికిత్స పొందుతున్న మొండమ్మ


చికిత్స పొందుతున్న ఎల్లమ్మ

మహదేవపూర్/వర్ధన్నపేట: కుటుంబ కలహాల నేపథ్యంలో అత్తపై కోడలు, భార్యపై భర్త కొడవలితో దాడి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎడపల్లి, వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో శనివారం ఈ ఘటనలు జరిగాయి. ఎడపల్లికి చెందిన దుర్గం మొండెమ్మ కుమారుడు లక్ష్మయ్యకు 8 ఏళ్ల క్రితం సమతతో వివాహం జరిగింది. శనివారం అత్త, కోడలు మధ్య గొడవ జరిగింది. క్షణికావేశానికి లోలైన సమత అత్త మొండమ్మపై నాటు కొడవలితో దాడి చేసింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజుకుమార్ తెలిపారు. మరో ఘటనలో భార్యాభర్తల మధ్య వాగ్వాదం భార్యపై కొడవలితో దాడికి దారితీసింది. వర్ధన్నపేటకు చెందిన ఓర్సు రామచంద్రు – ఎల్లమ్మ దంపతులు కొంతకాలంగా తరుచూ గొడవ పడుతున్నారు. రామచంద్రుకు ఎల్లమ్మ మూడో భార్య కాగా, మొదటి భార్య, రెండో భార్య కూతుర్లు, కుమారులతో గొడవలు జరిగేవి. శుక్రవారం రాత్రి ఎల్లమ్మతో రామచంద్రు తీవ్రంగా గొడవ పడ్డాడు. శనివారం తెల్లవారుజామున కొడవలితో కడుపులో పొడిచాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఎల్లమ్మ అపస్మారక స్థితికి చేరుకుంది. ఇరుగుపొరుగు వారు గమనించి వరంగల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఎల్లమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై రామారావు తెలపారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం

నల్లబెల్లి: రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి చెందాడు. ఎస్సై రాజారం కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అర్వయ్యపల్లి గ్రామానికి చెందిన ఎండి బాబర్(47) నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి విధులు ముగిశాక ద్విచక్రవాహనంపై నర్సంపేట నుంచి స్వగ్రామం వస్తున్నాడు. నల్లబెల్లి క్రాస్ రోడ్డుకు రాగానే ములుగు జిల్లా మల్లంపల్లి నుంచి ఎర్రమట్టి లోడుతో వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బాబర్ తలకు బలమైన గాయమైంది. సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని బాబర్‌ను నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. మృతుడికి భార్య మాదర్‌తో పాటు కుమారుడు యాకుబ్, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. యాకుబ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. కాగా, లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు.

మెడికల్ మాఫియా లబ్ధికే..

- రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయడం లేదు
- కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ


మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ

ఐనవోలు: మెడికల్ మాఫియాకు లబ్ధి చేకూర్చడం కోసమే ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సహకార శాఖ కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ ఆరోపించారు. లోక్‌సభ ప్రవాస్ యోజనలో భాగంగా హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలో శనివారం ఆయన పర్యటించారు. ముందుగా ఐనవోలులో మల్లికార్జునస్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం పున్నేలు క్రాస్ వద్ద గల సత్యం గార్డెన్‌లో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన ఆయుష్మాన్ భారత్ పథకంపై అవగాహన సదస్సులో కేంద్ర సహాయ మంత్రి మాట్లాడారు. పేదరికంలో పుట్టి పెరిగిన ప్రధాని నరేంద్రమోదీకి పేదవారి కష్టాలు తెలుసునన్నారు. పేదలకు అనారోగ్యం చేస్తే ఆస్తులు అమ్ముకొని రోడ్డుపై పడుతున్న విషయాన్ని గమనించి ఆయుష్మాన్ భారత్ పథకానికి రూప కల్పన చేశారని తెలిపారు. ఈ పథకంలో చేరిన వారికి 1,300 రకాల జబ్బులకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కమలం వికసించి డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, దాస్యం వినయ్‌భాస్కర్‌లు అవినీతి, అక్రమాలు చేసి వేల ఎకరాల భూములు సంపాదించారని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయరామారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కార్పొరేటర్ జలగం అనిత, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పాసవుతానో.. లేదోనని..

- పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య


హాసిని (ఫైల్)

ఎల్కతుర్తి: పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఇంటి వద్ద ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన శలగాని రమేష్ ఆర్ఎంపీగా పని చేస్తున్నాడు. వీరికి హాసిని(15) తోపాటు కుమారుడు ఉన్నాడు. హాసిని హసన్‌పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట వద్ద గల ఐపీఎస్ స్కూల్లో పదో తరగతి చదువుతుంది. యూనిట్ టెస్టుల్లో మార్కులు తక్కువగా వస్తున్నాయని.. వార్షిక పరీక్షల్లో పాస్ అవుతానో లేదోనని మనస్తాపం చెందిన హాసిని ఇంటి వద్ద రేకుల షెడ్డుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.